క్లుప్తంగా

యువకుల బైక్ రేసింగ్, యువకుడికి గాయాలు

తణుకు: తణుకు పట్టణంలో బైక్ రేసింగ్‌లతో యువకులు రెచ్చిపోతున్నారు. బుధవారం రాత్రి కొందరు యువకులు బైక్ రేసింగ్ చేస్తూ ఆటోను తప్పించబోయి ప్రమాదం చోటు చేసుకుంది. తణుకు మండలం వేల్పూరు వైపు నుంచి కొందరు యువకులు స్పోర్ట్స్ బైక్‌లపై తణుకు వస్తున్నారు. ఈ క్రమంలో వేల్పూరు రోడ్డులోని భాష్యం స్కూలు వద్దకు వచ్చే సరికి ఒక బైకర్ ఆటోను తప్పించబోయి రోడ్డుపై పడి జారిపడ్డాడు. ఈ ప్రమాదంలో సుమారు వంద మీటర్లు మేర బైక్ దూసుకెళ్లడంతో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఇదే సమయంలో అటుగా వెళుతున్న వాహనదారులు, ప్రయాణీకులు ఆగి మరీ యువకులకు చీవాట్లు పెట్టారు. ఇటీవలి కాలంలో ప్రధాన రోడ్లు వెంబడి ఈ తరహా బైక్ రేసింగ్‌లు నిర్వహిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. సాధారణ మోటారు సైకిలిస్టులను హెల్మెట్ పేరుతో జరిమానాలు విధిస్తున్న పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు ఇలాంటి యువకులపై చర్యలు తీసుకోకపోవడంతో రెచ్చిపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఎస్సైను కలిసిన ఆటో కార్మికులు

పాలకోడేరు: స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శ్రీనివాసరావును పాలకోడేరు మహాత్మాగాంధీ ఆటో యూనియన్ నాయకులు, కార్మికులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తమ సమస్యలు విన్నవించారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షుడు ఇళ్ల రమేష్, అధ్యక్షుడు జుత్తిగ పెద్దిరాజు, ఉపాధ్యక్షుడు వర్ధనపు బాలసుందరం, కార్యదర్శి పంపన వెంకటేశ్వర్లు, ట్రెజరర్ గెద్దాడ భాను చందర్, కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

రాములోరి ఊరేగింపు


రాములోరికి గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

ఆకివీడు: మండలంలోని చెరుకుమిల్లి గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా రాములోరిని అంగరంగ వైభవంగా ఊరేగించారు. గ్రామంలోని గూడవల్లివారివీధిలో నవమి ఉత్సవాలు ముగింపు సందర్భంగా గ్రామోత్సవం నిర్వహించారు. రామకమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆనందోత్సాహంతో పాల్గొన్నారు. గురువారం భారీ అన్న సమారాధన ఏర్పాటుచేయనున్నట్టు కమిటీ ప్రతినిధులు ముక్కు దుర్గారావు, వెలివల నాగరాజు, వాకాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అపార్ట్‌మెంట్‌కు ఫోకస్ లైట్ ఏర్పాటుకు చర్యలు

పాలకొల్లు అర్బన్: ప్రతి అపార్టుమెంట్‌కి ఒక ఫోకస్ లైట్ ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకోవాలని జెడ్పీచైర్మన్ కవురు శ్రీనివాస్ మునిసిపల్ అధికారులకు ఆదేశాలిచ్చారు. బుధవారం టిడ్కో గృహాల్లో నివసిస్తున్న ప్రజల సమస్యలను శ్రీనివాస్ స్వయంగా తెలుసుకున్నారు. వీధిలైట్లు ఏర్పాటు చేయడం వల్ల హైటెన్షన్ వచ్చి లైట్లు మాడిపోతున్నాయని మునిసిపల్ అధికారులు శ్రీనివాస్ దృష్టికి తీసుకురావడంతో ఫోకస్ లైట్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే అపార్టుమెంట్‌ల మధ్యలో భారీగా పెరిగిపోయిన చెట్లు, తుప్పలు తొలగింపునకు మునిసిపల్ నిధులతో మిషన్ కొనుగోలు చేయాలని శ్రీనివాస్ ఆదేశాలిచ్చారు. అలాగే ప్రస్తుతం ఎంట్రన్స్ గేట్ మూసివేసి రెండో గేటులో నుంచి రాకపోకలు సాగించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. త్వరలో మరో 2 వేల మందికి టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అందించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనికి సంబంధించి రిజిస్ట్రేషన్ చురుగ్గా సాగుతోందన్నారు. ఎల్‌అండ్‌టీ జీఎం యోగానంద్, మునిసిపల్ కమిషనర్ ఆచారి, మునిసిపల్ డీఈ సాంబశివుడు, వైఎస్సార్ సీపీ పట్టణ యూత్ అధ్యక్షుడు మానుకొండ శ్రీనుబాబు, పార్టీ నాయకులు కోట రత్నరాజు, గేదెల నరసింహారావు, మన్సూర్ షేక్ తదితరులు పాల్గొన్నారు.

నీతి ఎన్నటికీ గెలుస్తూనే ఉంటుంది


మాట్లాడుతున్న శాప్ చైర్మన్ సిద్ధార్థరెడ్డి

పెనుమంట్ర: నీతివంతమైన పాలన అందించే వారు ఎప్పటికీ గెలుస్తూనే ఉంటారని, అదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విషయంలో నిజమవుతుందని ఏపీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అన్నారు. బుధవారం పెనుమంట్రలో కనకదుర్గమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం, శ్రీ సీతారాముల తెప్పోత్సవంలో పాల్గొన్నారు. తొలుత ఆచంట నియోజకవర్గంలో పెనుమంట్ర మండలం ఎస్ ఇల్లింద్ర పర్రు చేరుకొని మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఇల్లింద్రపర్రు, మల్లిపూడిల్లో పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ శ్రేణులు అన్నీ భారీ ర్యాలీగా పెనుమంట్రకు బైరెడ్డి సిద్ధార్థరెడ్డిని తీసుకువచ్చారు. రుడా చైర్‌పర్సన్, ఆచంట నియోజకవర్గ పరిశీలకురాలు మేడపాటి షర్మిలా రెడ్డి, యోగా అసోషియేషన్ అధ్యక్షుడు చెరుకువాడ నరేష్ రాజు, ఏఎంసీ చైర్మన్ వెలగల వెంకట రమణ, ఎంపీపీ కేవీఎస్ నారాయణరెడ్డి(వాసు), జెడ్పీటీసీ సుభాషిణి పాల్గొన్నారు.

అంబరాన్నంటిన ఆసరా సంబరాలు

- సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం
- పోటెత్తిన మహిళలు
- ఆసరా చెక్కు అందజేత


డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు రుణమాఫీ చెక్కు అందిస్తున్న వంకా రవీంద్రనాథ్, పీవీఎల్ నర్సింహరాజు, రౌతు సూర్యప్రకాశరావు, గాదిరాజు సుబ్బరాజు, తదితరులు


ఆకివీడులో సభకు హాజరైన మహిళలు


సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

ఆకివీడు: ఆసరా సంబరాలు ఆకివీడులో అంబరాన్ని అంటాయి. మిన్నంటిన ఆనందంతో మండుటిండను సైతం లెక్కచేయకుండా మహిళలు స్థానిక సీఎం హైస్కూల్ ఆవరణలో బుధవారం మధ్యాహ్నం ఏర్పాటుచేసిన ఆసరా సభకు హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు మాట్లాడుతూ మహిళలు పెద్ద సంఖ్యలో సభలకు హాజరవుతున్నారంటే ప్రభుత్వం పట్ల, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన పట్ల పూర్తి నమ్మకంతో ఉన్నారని స్పష్టమవుతోందని చెప్పారు. రాష్ట్రంలో అమలుచేస్తోన్న పథకాలతో మహిళలు ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నట్టు చెప్పారు. ఆర్థికంగా, రాజకీయంగా మహిళలు మహారాణులు కావాలన్నదే సీఎం జగన్ ధ్యేయమన్నారు. డ్వాక్రా మహిళల కష్టాల్ని తెలుసుకున్న సీఎం జగన్ రుణమాఫీ పథకాన్ని అమలుచేస్తున్నారని చెప్పారు. ఉండి నియోజకవర్గంలో మూడు విడతల్లో 1,57,089 మంది మహిళలకు రూ.187.83 కోట్లు రుణమాఫీ అయిందని వివరించారు. మరో ముఖ్యఅతిథి ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ మాట్లాడుతూ ప్రతిపక్షాలకు చిత్త శుద్ధిలేదని, ప్రజా సంక్షేమాన్ని కోరుకోవడంలేదని ఆరోపించారు. అసెంబ్లీ, శాసన మండలిలో ఏం జరుగుతుందో తెలుసుకునేందుకు వీడియోలు చూస్తే ప్రతిపక్షం చేష్టలకు ప్రతి ఒక్కరూ తల దించుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్రంలోని పేదల అభివృద్ధే ధ్యేయంగా సీఎం జగన్ పనిచేస్తున్నారని వివరించారు. అభివృద్ధి, సంక్షేమాన్ని టీడీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని ఆరోపించారు. సీఎం జగన్ అమలుచేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. నియోజకవర్గ పరిశీలకులు రౌతు సూర్యప్రకాశరావు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి మహిళలంతా వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజును గెలిపించాలని కోరారు. ఆయన పదవి లేకుండానే నియోజకవర్గం కోసం నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. లబ్ధిదారులకు డ్వాక్రా రుణమాఫీ చెక్కు అందజేశారు. కార్యక్రమానికి నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి అధ్యక్షత వహించగా, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు గాదిరాజు సుబ్బరాజు, జెడ్పీటీసీ యండగండి శ్రీను, ఎంపీపీ కఠారి జయలక్ష్మి, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పళ్లెం అరుణకుమారి, పాతపాటి శ్రీనివాసరాజు, కేశిరెడ్డి మురళి, అంబటి రమేష్, నంద్యాల సీతారామయ్య, మేకా పార్వతి, గాలిసామ్రాజ్యం, మోరా జ్యోతి, మోటుపల్లి గంగాధరరావు, జి.ధనరాజు, శిరపు శ్రీనివాస్, పలువురు కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, డ్వాక్రా మహిళలు, గ్రామ సంఘ అధ్యక్షులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలు తెలుసుకునేందుకే


భీమవరంలో పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే శ్రీనివాస్ తదితరులు

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

సాక్షి, భీమవరం : ప్రజాసమస్యలను మరింత లోతుగా తెలుసుకుని ప్రభుత్వ పాలనలో ప్రజలు కోరుకుంటున్న విధంగా మార్పులు చేయడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ శ్రేణులు విజయవంతం చేయాలని భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో జగనన్నే మా భవిష్యత్తు పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో పాలన చేసిన ముఖ్యమంత్రులకు భిన్నంగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వినూత్న ఆలోచనలతో ప్రజలకు మరింత మేలు చేయడానికి, సుపరిపాలన అందించడానికి సచివాలయ వ్యవస్థతోపాటు వార్డు, గ్రామ వలంటీర్లను నియమించినట్లు చెప్పారు. గతంలో ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి, సంక్షేమ పథకాలు అందుకోడానికి ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరగాల్సివచ్చేదని జగన్ సంకల్పంతో ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలు చేరుతుండగా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటున్నారన్నారు. గతంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు 600 వాగ్దానాలు చేసి అందలమెక్కాక ఒక్కటి అమలు చేయకపోవడంతో ప్రజల్లో రాజకీయ నాయకుల పట్ల విశ్వాసం సన్నగిల్లిందన్నారు. ఇటువంటి తరుణంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నందున జగనన్నే మా నమ్మకం అంటూ ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని శ్రీనివాస్ స్పష్టం చేశారు. ప్రజల నుంచి మరింత విశ్వాసం పొందడానికి సమస్యల సత్వర పరిష్కారానికి వైఎస్సార్‌సీపీ సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను పూర్తిగా తెలుసుకోడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. తాను 7వ తేదిన పట్టణంలోని 1వ వార్డులో కార్యక్రమం ప్రారంభించనున్నట్లు శ్రీనివాస్ చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ తోట భోగయ్య, పార్టీ జేసీఎస్ కన్వీనర్లు నల్లం రాంబాబు, గాదిరాజు సుబ్రహ్మణ్యంరాజు(తాతరాజు), చెల్లబోయిన సూర్యప్రకాష్, కోమటి రాంబాబు, గూడూరి ఓంకార్, మానుకొండ ప్రదీప్, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు పాల్గొన్నారు.

మోటారు సైక్లిస్టుకు గాయాలు

ఆకివీడు: మోటారు సైకిల్‌పై వెళ్తున్న మంగళంపాటి రవిచంద్రను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయని ఎస్సై కె.రాజారెడ్డి బుధవారం తెలిపారు. గత నెల 31న సినిమా చూసి ఇంటికి వెళ్తుతున్న రవి చంద్రను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో, అనంతరం గుంటూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్టు పేర్కొన్నారు. అక్కడ నుంచి బాధితుడి తండ్రి శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

జగనన్న గృహనిర్మాణాలకు రూ. 5 లక్షలు ఇవ్వాలి


భీమవరంలో రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న భీమారావు

సాక్షి, భీమవరం : పెరుగుతున్న గృహ నిర్మాణ సామాగ్రి ధరలకనుగుణంగా జగనన్న గృహ నిర్మాణాలకు రూ. 5 లక్షలు కేటాయించాలని, టిడ్కో గృహాలను వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. బుధవారం భీమవరం ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. జగనన్న గృహ నిర్మాణాలకు ప్రభుత్వం ఇస్తున్న రూ. 1.80 లక్షలు సరిపోకపోవడంతో లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. టిడ్కో గృహాలను తక్షణమే లబ్ధిదారులకు అందించాలని భీమారావు కోరారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కళింగ లక్ష్మణరావు, ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చెల్లబోయిన రంగారావు, కలిశెట్టి వెంకట్రావు, సనపల శ్రీనివాస్, ఎం.సీతారాం ప్రసాద్, పూసపాటి వెంకట్రామరాజు తదితరులు పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి


భీమవరం ఎమ్మెల్యే శ్రీనివాస్ క్యాంపు కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు


వీరవాసరంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం



వేంపాడు గ్రామంలో జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు

భీమవరం : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద బుధవారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, పార్టీ నాయకులు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ పట్టణ కన్వీనర్ తోట భోగయ్య మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కోసం జగ్జీవన్‌రామ్ చేసిన సేవలను కొనియాడారు. మావుళ్ళమ్మ దేవస్థానం కమిటీ చైర్మన్ మానేపల్లి నాగన్న బాబు, పార్టీ నాయకులు పేరిచర్ల సత్యనారాయణరాజు, గంటా సుందర్‌కుమార్, జంగం మాణిక్యాలరావు, అల్లూరి నాగవల్లి, కానుబోయిన వెంకటరమణ, పాలవెల్లి మంగ, పెచ్చేటి ప్రసాద్, గాదిరాజు రామరాజు, నూకల కనకారావు తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో...

ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక యూటీఎఫ్ భవనంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు పసల వెంకటేశ్వరరావు ఆధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాసా విజయబాబు, రత్నరాజు, ఆకుమర్తి వెంకటరత్నం, ఉండ్రాజవరపు బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ ఆశయసాధనకు కృషి చేయాలి

వీరవాసరం : డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గూడూరు ఓంకారం అన్నారు. వీరవాసంలో బుధవారం బాబూ జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించారు. కొణితివాడ, రాయకుదురు, తోకలపూడి, అండలూరు గ్రామాల్లో డాక్టర్ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. కేకును కట్ చేసి ఆయా గ్రామాల్లో విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో నేతల జాన సుందర్ రాజు, ఉలపర్తి శీను, గొలగాని సత్యనారాయణ, యరకరాజు చినబాబు, నూకల కనకారావు, నాగరాజ శ్రీనివాసరాజు, బొల్లుపల్లి శ్రీనివాస్ చౌదరి, తానేటి దావీదు, గడ్డం భాస్కరరావు, గడ్డం భారతి, తానేటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ ఆశయాలు ఆదర్శనీయం

కాళ్ల: స్వాతంత్ర్య సమరయోధులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి, ఎస్పీ యు.రవి ప్రకాష్ సూచించారు. బుధవారం కాళ్ల మండలం వేంపాడు గ్రామంలో బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కలెక్టరు, ఎస్పీలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కలెక్టరు పి.ప్రశాంతి మాట్లాడుతూ కులరహిత సమాజం, సామాజిక సమానత్వం, స్వేచ్ఛ, అంటరానితనం నిర్మూలన కోసం జీవితాంతం కృషి చేసిన గొప్ప ప్రజ్ఞాశాలి బాబూ జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. దేశంలో ఆహార సంక్షోభం సంభవించినప్పుడు హరిత విప్లవానికి నాంది పలికారని, ప్రజాపంపిణీ వ్యవస్థకు శ్రీకారం చుట్టి ఎంతో మంది పేదల ఆకలి తీర్చారని గుర్తుచేశారు. ఎస్పీ రవిప్రకాష్ మాట్లాడుతూ ఆర్థిక సమానత్వం కోసం శ్రమించిన జగ్జీవన్‌రామ్ బాటలో ప్రతి ఒక్కరూ పయనించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ దాసిరాజు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారు కె.శోభారాణి, తహసీల్దారు టీఏ కృష్ణారావు, ఎంపీడీఓ జి.స్వాతి, సర్పంచ్ యిర్రింకి పద్మావతి, మాజీ సర్పంచ్ వీరమల్లు బోసు, ఉప సర్పంచ్ వేగేశ్న సుమన్, ఇర్రింకి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాలకోడేరులో..

పాలకోడేరు: స్థానిక గరువు వద్ద ఉన్న భారత తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన సేవలను వక్తలు కొనియాడారు. సర్పంచ్ యింజేటి మరియమ్మ, తహసీల్దార్ షేక్ హుస్సేన్, ఆర్ఐ నాగభూషణరావు, ఎస్సై శ్రీనివాసరావు, కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు, కునాధరాజు మురళీకృష్ణంరాజు, గాదిరాజు రాంబాబు, కొత్తపల్లి ఏడుకొండలురాజు, దెందుకూరి వెంకట్రాజు, దొంగ కృష్ణ, ఆళ్ల నాగేశ్వరరావు, మామిడిశెట్టి మూర్తి పాల్గన్నారు.

వాంద్రంలో..

ఉండి: మండలంలోని వాంద్రం గ్రామంలో మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుక మాజీ ఎంపీటీసీ, ఎమ్మార్పీఎస్ నాయకుడు కనపాల యేసు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బాబూ జగ్జీవన్‌రామ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు కనపాల ప్రసాద్‌బాబు కేక్ కట్ చేశారు. బాబూ జగ్జీవన్‌రామ్ సేవలను కొనియాడారు. ఎమ్మార్పీఎస్ నాయకులు కనపాల కిరణ్, కేకేఎస్ శ్రీను, నరసన్న, సంతు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం కార్యాలయంలో..

ఆకివీడు: సీపీఎం స్థానిక కార్యాలయంలో బుధవారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పార్టీ పట్టణ కమిటీ కార్యదర్శి కె.తవిటినాయుడు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గేదల ధనుష్, గండేటి ఈశ్వరరావు, బొర్రా శ్రీను, బొక్కా వర్మ, బొర్రా సత్యంతదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా గ్రామాల అభివృద్ధి


మహదేవపట్నంలో సీసీ రోడ్డు ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

ఉండి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. బుధవారం ఉండి మండలం మహదేవపట్నం గ్రామంలో రూ.60 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు గ్రామ ఉపసర్పంచ్ ముదునూరి సుబ్బరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పీవీఎల్ పాల్గొని ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ సంక్షేమ పాలనతో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాల అభివృద్ధే అజెండాగా తీసుకున్నట్టు చెప్పారు. మహదేవపట్నంలో నిర్వహించిన గడపగడపకు కార్యక్రమంలో రూ.20 లక్షలతో దళితవాడలో, బీసీ ఏరియాలో సీసీ రోడ్డు, మండలం నుంచి రూ.7.50 వేలు, జెడ్పీ నిధులు రూ.9 లక్షలు, పాఠశాలకు నాడు–నేడులో రూ.13 లక్షలు ఇలా మొత్తం రూ.60 లక్షలతో పనులు చేపట్టి ప్రారంభిస్తున్నట్టు పీవీఎల్ వివరించారు. మహదేవపట్నం అభివృద్ధిలో ముందుందని అన్నారు.

శ్రీనివాస్ నియామకంపై త్వరలో ఉత్తర్వులు

ఉండి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా మహదేవపట్నం గ్రామానికి చెందిన కడలి శ్రీనివాస్‌ను నియమిస్తూ త్వరలోనే ఉత్తర్వులు జారీ అవుతాయని పీవీఎల్ చెప్పారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఓసీ కోటాలో ఏఎంసీ చైర్మన్ ఇవ్వాల్సి ఉన్నా బీసీలకు కేటాయించినట్టు తెలిపారు. గతంలో మండల పరిషత్ వైస్ ఎంపీపీగా గ్రామానికి చెందిన గుత్తుల కనకమహాలక్ష్మిని నియమించామని గుర్తుచేశారు. ఈ విధంగా.. మహదేవపట్నం గ్రామం రాజకీయంగా ఎంతో ముందుందన్నారు. గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న వైఎస్సార్‌సీపీని వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించాలని పీవీఎల్ కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణ రాజు, రాష్ట్ర జానపద కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, వైస్ ఎంపీపీ గుత్తుల కనకమహాలక్ష్మి, ఉపసర్పంచ్ ముదునూరి సుబ్బరాజు, మద్దా అభిషేక్ రాజు, వేగేశ్న రాంబాబురాజు, వేగేశ్న వెంకట్రామరాజు, బాలం తులసీ, బలే శేఖర్, జయరాజు, కోలాతి రాజు, శ్రీరామకృష్ణ, గుడాత శ్రీను, వీరవల్లి దినాకర్, బొక్కా శ్రీను, కడలి శ్రీనివాస్, మంగం రవికుమార్, గంటా కృష్ణ, కేతా శ్రీరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నూతన లేసు డిజైన్లపై దృష్టి సారించాలి

నరసాపురం రూరల్: మారుతున్న కాలం వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా లేసు ఉత్పత్తుల తయారీకి నాంది పలకాలని ఏపీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ (పీఆర్ అండ్ ఆర్డీ) బి రాజశేఖర్ అన్నారు. బుధవారం రుస్తుంబాద లేసుపార్కు ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయస్థాయిలో నరసాపురం లేసు ఉత్పత్తులకు గుర్తింపు ఉందన్నారు. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్తకొత్త డిజైన్లతో లేసు ఉత్పత్తులను తయారు చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ ఎంతో గొప్ప చరిత్ర కలిగి ఒకప్పుడు ఎంతో వైభవంగా వర్ధిల్లిన లేసు పార్కును గత ప్రభుత్వంలో ప్రైవేటువారి భాగస్వామ్యంతో పూర్తిగా దుర్వినియోగం చేశారన్నారు. కోట్లాది రూపాయలతో గతంలో లేసుపార్కును అభివృద్ధి చేసి తీర్చిదిద్దామన్నారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ లేసు ఉత్పత్తులకు ఫ్లిప్‌కార్ట్ ద్వారా ఆన్‌లైన్ షాపింగ్‌లో మార్కెటింగ్ చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. హైదరాబాద్ నుండీ వచ్చిన ఫ్యాషన్ డిజైనింగ్ విద్యార్థులతో స్థానిక లేసు అల్లికా మహిళలకు శిక్షణను ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. తొలుత ఇటీవల ఆధునికీకరించిన లేసు పార్కును స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సీఈవో ఇంతియాజ్, సబ్ కలెక్టర్ సూర్యతేజ, డీఆర్‌డీఏ పీడీ వేణుగోపాల్, కె శ్రీనివాస్, జిల్లా పంచాయతీల అధికారి నాగలత, డ్వామా పీడీ రాజేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సర్ బర్రి శ్రీవెంకటరమణ, ఎంపీపీ మైలా బత్తుల సోనీ, జెడ్పీటీసీ బొక్కా రాధాకృష్ణ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు 3 రోజుల్లో వేతనాలు

నరసాపురం రూరల్: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేసే కూలీలకు చేసిన పనికి మూడు రోజుల వ్యవధిలోనే వేతనాలు వారి ఖాతాలో జమ చేయాలని పీఆర్ అండ్ ఆర్డీ స్టేట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ పథకం రికార్డులను, మస్తరు నమోదు, వేతనాల చెల్లింపు పక్రియ తదితర అంశాలను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కంప్యూటర్ ఆపరేటర్, అకౌంట్ అసిస్టెంట్ దివి రంగనాయకులు, టెక్నికల్ అసిస్టెంట్ కోట బాబూరావులను రాజశేఖర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఈజీఎస్ లో పనిచేసే ఏపీఓలకు ఇటీవల గ్రేడ్‌లు నిర్ణయించిన మాదిరిగానే ఇదే శాఖలో పనిచేస్తున్న సీవో, టీఏ లకు కూడా గ్రేడ్‌లను ఫిక్స్ చేసి జీతాలు చెల్లించేలని కోరుతూ ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు డి.రంగనాయకులు, కార్యదర్శి ఒమెగారాజులు స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్‌కు వినతి పత్రాన్ని అందించారు.

వైభవంగా తీర్థ మహోత్సవం


అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

పెనుమంట్ర: గ్రామంలోని శ్రీకనకదుర్గమ్మవారి తీర్థ మహోత్సవం, సీతారాముల తెప్పోత్సవం బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. 60 ఏళ్లగా ఆనవాయితీగా జరుగుతున్న తీర్థ మహోత్సవానికి పరిసర ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలి వచ్చారు. ఊర చెరువులో శ్రీ సీతారాముల తెప్పోత్సవం కనుల పండువగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాధరాజు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.